విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, మార్చి 2025

ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంతో సాదించిన పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం అనంతపురం టవర్ క్లాక్ వద్ద సిపిఐ,ఎఐటియుసి, రైతు సంఘం, ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్, మహిళా సమాఖ్య ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ టవర్ క్లాక్ చుట్టూ ప్రదర్శన చేస్తూ నినాదాలు హోరెత్తించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణను మానుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ముందుగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ మూడవ సారి అధికారాన్ని చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించలేదని ప్రజలకు హామీ ఇచ్చి లక్షల కోట్లు విలువ చేసే ఉక్కు పరిశ్రమను ప్రధాని తన అనుచరులలో అదానీ లాంటి వారికి అతి తక్కువ ధరకు కట్టబెట్టడానికి పన్నాగము పన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను గట్టిగా వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జాఫర్ డిమాండు చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కాకుండా కాపాడుటలో కూటమి ప్రభుత్వం అదుపు తప్పిందన్నారు. పరిశ్రమకు సొంత గనులు కేటాయించ కుండ పరిశ్రమను ప్రైవేటీకరణకు మగ్గుచూపడం సిగ్గు చేటన్నారు. కూటమి గెలిస్తే ప్రైవేటీకరణ నుండి కాపాడుతామని చెప్పిన వాగ్దానము ఏ మైందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగ భద్రత కరువైదన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్డీయే నాయకులు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా కాపాడే బాధ్యత మాదే నని ప్రశ్నించి పోరాడే తత్వం మాది అన్న డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏమైయాడని మల్లికార్జున ప్రశ్నించారు. పరిశ్రమను, కార్మికులను కాపాడే బాధ్యతతో కేంద్ర ప్రభుత్వ దేనిని ఇచ్చిన వాగ్దానమును నిలబెట్టుకోలేని వారు అధికారములో ఉండే పరి కోల్పోయారని జిల్లా ఎఐటీయుసి ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి ఆరోపించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని కూడ బలికి ఇచ్చిన హామి ఏ మైందని రాజారెడ్డి కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. దేశంలో సంపదను సృష్టించే పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తూ లక్షలాది కార్మికులను రోడ్డు పాలు చేస్తుందని రాజారెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రమణయ్య, సి.లింగమయ్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్‌గౌడ్, ఎఐవైఎఫ్ రాష్ట్రఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్,గిరిజన సమాఖ్య రాష్ట్రనాయకులు వై.యల్.రామాంజినేయులు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి హనుమంతరాయ, కుళ్ళాయిస్వామి, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శి పార్వతి ప్రసాద్, పద్మావతి, ఎఐటీయుసి నగర అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, వి.కె.కృష్ణుడు నాయకులు సుందర్‌రాజు, మున్నా, నగరకార్యదర్శి ఇన్నాఫ్, ఖాజాహుస్సేన్, జిల్లా సిపిఐ సభ్యులు ఎల్లుట్ల నారాయణస్వామి, యం.ఈశ్వరయ్య, వై.ఎఫ్, ఎస్.ఎఫ్, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వర్సిటీ మాజీ వీసీపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గతంలో వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన రామకృష్ణారెడ్డి పైన విజిలెన్స్ కమిటీతో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శుక్రవారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతు రాయుడు, కుళ్లాయి స్వామిలు మాట్లాడుతూ గతంలో ఎస్కే యూనివర్సిటీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన రామకృష్ణారెడ్డికి అర్హతలు లేకపోయినా రాజకీయ నాయకుల అండతో వైస్ ఛాన్సలర్ బాధ్యతలు అప్పజెప్పారని ఇది దుర్మార్గమైన చర్యను వారు ఆరోపించారు.వైసీపీ కార్యకలాపాలుగా చేపట్టి విసి విధులకే చెడ్డపేరు తీసుకొస్తున్నాడని, యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని తెలిపారు. యోగివేమన యూనివర్సిటీలో పనిచేసిన సందర్భంలో అవినీతి ఆరోపణలు దళిత విద్యార్థులను వేధించి వారు ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేశారని వారు తెలిపారు.అతనిపై పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. శీతలవ్యవస్థలో చేరుకున్న వర్సిటీ హాస్టల్లో పట్టించుకోకుండా కమిషన్ల కోసం క్యాంపస్ లో రెండు వరస రోడ్లు ఇండోర్ స్టేడియం మరియు పరీక్షల విభాగం అధునపు భవనం, రాజకీయ నాయకుల విగ్రహాల నిర్మాణం పేరుతో అనవసరంగా కోట్లాది రూపాయలు యూనివర్సిటీ నిధులు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు యూనివర్సిటీ ఫౌండేషన్ పేరుతో అనవసరంగా రబ50 లక్షలు దుర్వినియోగం చేశారన్నారు. యూనివర్సిటీలో ఫిక్స్ డిపాజిట్లు చేసిన సొమ్మును 40 కోట్ల రూపాయలు కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు ఎక్కువ టెండర్లు వేసి ఆపనులను చేయకుండా మధ్యలోనే వదిలేశారని ఇదంతా తమ లబ్ధి కోసమే నని అదేవిధంగా కాంట్రాక్టర్లతో లోపాయికర ఒప్పందం చేసుకొని విచ్చలవిడిగా యూనివర్సిటీ సొమ్మును కాజేశారని పేర్కొన్నారు. యూనివర్సిటీలో నిర్మించిన స్టేడియం ఎనిమిది కోట్ల రూపాయలను వాడుకొని మధ్యలోనే నిర్మాణం చేపట్టకుండా వదిలేసారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ నగర కార్యదర్శి ఉమా మహేష్ నాయకులు సమీర్, సాయి, హేమంత్, కార్తీక్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండల కేంద్రంలోని ఆర్డీటి పాఠశాలలో శుక్రవారం ఆర్డీటి అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళాకు పంచిపెట్టారు. ఎటిఎల్ వెంకటేశులు, చంద్రశేఖర్ మాట్లాడుతు మహిళాలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. బాలికలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. బాల్యవివాహాలు చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఓ నాగరాజు, సిబిటి రాజు తదితరలు పాల్గొన్నారు.

గుమ్మేపల్లిలో.. గాలికుంటు వ్యాధి టీకాలు

విశాలాంధ్ర-శింగనమల : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను రైతులు తమ పశువులకు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వై రమేష్ రెడ్డి సర్పంచ్ దేగల లలితమ్మ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి రైతులను కోరారు. శింగనమల మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి వై రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు వేసే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఒక పశువు నుంచి మరో పశువుకు త్వరగా వ్యాధి సంక్రమిస్తుందని, ఈ వ్యాధి సోకడం వల్ల పాల ఉత్పత్తి బాగా తగ్గి రైతుకు నష్టం కలుగుతుందన్నారు. పశువులు,జీవాల పెరుగుదల రేటు క్షీణిస్తుందని తెలిపారు. పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లుమడి పశు వైద్యాధికారి మల్లిక, ఆంజనేయులు, గోపాలమిత్ర శేఖర్ టీడీపీ నాయకులు బాలిరెడ్డి, దేగల కిరణ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వలసలు నివారించి, పనులు కల్పించాలి

- 50 కోట్ల బకాయిలు తక్షణ విడుదల చేయాలి
- జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : జిల్లాలో ఉపాధి హామీ కూలీల వలసలను నివారించి తక్షణమే పనులు కల్పించాలని అలాగే పనులు చేసిన కూలీలకు పెండింగ్ బకాయిలు 50 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 31మండలాలులో 425గ్రామ పంచాయితీలలో వ్యవసాయ పనులు లేనందున దాదాపు 42 వేలమంది కూలీలు ప్రతిదినము ఉపాధి పనులకు హాజరు కావడం జరుగుతుందన్నారు. పనులు చేసి పది వారాలు అవుతున్నప్పటికీ కూలీలకు రావలసిన వేతన బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర జరుగుతోందని దీనిని కూలీలందరూ ఐక్యంగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం సమర్థవంతంగా అమలు చేయడం కోసం రాజకీయ నాయకుల జోక్యం పూర్తిగా నివారించాల్సిన అవసరము ఉందన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు పనులు లేక జీవనం కోసం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహా రాష్ట్ర, ఏపీలోని కోస్తా జిల్లాలకు వలసలు పోతు న్నారని వలసలు వెళ్లిన చోట ఉండడానికి సరైన వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతు న్నారని పేర్కొన్నారు. వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కూలీలు వలసలు పోకుండా ఆదుకుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం 700/- రూపాయలు ఇవ్వాలని జాబ్ కార్డులో వున్న, అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని సిద్దరాంపురం గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డి వాములు, వేరశెనగపొట్టు కాలి బూడిదైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కురుబ నాగప్పకు చెందిన 10ఎకరాల వరిగడ్డి, రాయపురం వన్నూరుస్వామికు చెందిన 2.5ఎకరాల వేరశెనగపొట్టు గ్రామ శివా రులో గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారు. అయితే వాటికి ప్రమాద వశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో రెండు వాములు అగ్నికి ఆహుత య్యాయి. వెంటనే స్థానికులు గమనించి మంటలు ఆర్పేందుకు ప్రయ త్నించారు. సమీపంలోని జిందాల్ ప్యాక్టరీనుంచి అగ్నిమాపక యంత్రం రప్పించి మంటలు అదుపు చేసినట్లు స్థానికు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.2లక్షలు ఆస్తి నష్టం వాటిలిందని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉండవచ్చు అని అనుమానిసు బిన్నారు. తన పశువులు ఆకలితో అలమటిస్తాయని, తిరిగి పశుగ్రాసం కొనడానికి తమ వద్ద ఆర్థిక స్తోమత లేదని, తమను ప్రభుత్వం అదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

పాల్తూరులో.. పశుగ్రాసం దగ్ధం

విశాలాంధ్ర-ఉరవకొండ : విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో పశువుల మేత కోసం నిల్వ ఉంచిన పశుగ్రాసం దగ్ధమైంది. గ్రామానికి చెందిన రైతు సంజీవ పశువుల కోసం పశుగ్రాసాన్ని నిలువ ఉంచగా శుక్రవారం ప్రమాదవశాత్తూ మంటలు వ్యాపించి క్షణాల్లో పశుగ్రాసం దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను అదుపు చేశారు. దీంతో పక్కనే ఉన్న గడ్డివాములకు ప్రమాదం తప్పింది. దాదాపు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయారు.

రేపు సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - గుంతకల్ : శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ ఈ నెల30.03.2025 నుండి 01.04.2025వరకు ఈ ముదురోజులు నిర్వహించే ఉగాది మహోత్సవాలలో భాగంగా గుంతకల్ ఆర్డీవో సమక్షంలో రేపు శ్రీరామదూత నిలయం నందు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడమైనది.

19న బహిరంగ వేలం పాట

విశాలాంధ్ర-గార్లదిన్నె :పోలీస్ స్టేషన్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు 23 ద్విచక్ర వాహనాలు తుప్పు పట్టి ఉన్నాయన్నారు. 19వ తేదీ వేలంపాట నిర్వహిస్తామని, ముందస్తుగా వేలంపాటలో పాల్గొనేవారు రూ.500 డిపాజిట్ చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించుటకు ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం నగర పరిధిలో పలు పాఠశాలలను ఉన్నతపాఠశాలలుగా ఉన్నతీకరించాలని శుక్రవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎస్.టి.యు నాయకులు మాట్లాడుతూ జి.వో. 117 ఉత్తర్వులు రద్దు నేపథ్యంలో కొత్త విధి విధానాలను ప్రవేశ పెడుతూ 1నుండి 5తరగతులకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 6,7,8 తరగతులలో 60 కి పైగా ఉంటే వాటిని ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించాలని ఇటీవల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతపురం నగర పరిధిలో నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయని కొన్ని దశాబ్దాలుగా అవి ప్రాథమికోన్నత పాఠశాలలు గానే ఉన్నాయి కనుక వాటిని ఉన్నత పాఠశాలలుగా ఇంతవరకు మార్పు చెందలేదని ఈ పాఠశాలల్లో 6,7,8 తరగతులకు దాదాపు వంద మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం కేవలం 15వ వార్డు ప్రాథమికోన్నత పాఠశాలను మాత్రమే ఉన్నత పాఠశాలగా ఉన్నతీ కరించుటకు అనుమతి కోరారు అయితే అనంతపురం నగర పరిధిలో జనసాంద్రత ఎక్కువ, రవాణా రద్దీ దృష్ట్యా యస్.సి. యస్.టి., బి.సి ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఎక్కువగా కార్పొరేషన్ పాఠశాలల పైనే ఆధారపడి ఉన్నారు కనుక మీరు దయచేసి ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు నెహ్రూ ప్రాథమికోన్నత పాఠశాల, మహాత్మా గాంధీ ప్రాథమికోన్నత పాఠశాల, రహమత్ ప్రాథమి కోన్నత పాఠశాల, ఎన్టీఆర్ ప్రాథమిక పాఠశాల ఝాన్సీ లక్ష్మీబాయి ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ప్రమోట్ చేయాలని ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేష్ ప్రసాద్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్. నాయకులు, పి.జనార్దన్,పి.విరుపాక్షి గౌడ్, జి.యుగంధర్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.ప్రభాకర్, జి.సురేష్, నరసింహులు, మల్లికార్జున, రామకృష్ణ, రమేష్ గంగాధర్, నగర సీనియర్ నాయకులు దాసరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గంలో దాదాపు 39మందికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ సిఫారసులతో మంజూరైన రూ.33.97లక్షలు సిఎం సహాయనిధి చెక్కులను టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులుకు ప్రభుత్వం సహాయం చేసిందన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మోసపూరిత ప్రకటనలు నమ్మకండి

విశాలాంధ్ర-కనేకల్ : వినియోగదారులు మోసపోకుండ అండగా వినియోగదారుల రక్షణ చట్టం ఉంది. కావున ఈ చట్టంపై ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) వ్యవస్థాపకులు కాశల కోనయ్య ఆదేశాల మేరకు కనేకల్ మండల మహిళా అధ్యక్షులు పి.చంద్రమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులు మోసపోకుండా అన్ని చట్టాలపై అవగాహన కలిగి ఉండి. మన హక్కులను సద్వినియోగపరచుకోవాలని అన్నారు. 1986 మార్చి 15ను ప్రపంచ వినియోగదాల దినోత్సవంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. 1986 నుంచి అమలులో ఉండి 2019లో మెరుగుదిద్దారు. మార్పులతో ఏర్పడిన ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ చట్టం ఐక్యరాజ్యసమితి రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ చట్టం అమలులో లోపాలను గుర్తించి మరలా 2019లో వినియోగదాల చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం ద్వారా కల్తీలు మోసపూరిత ప్రకటనలు సేవా లోపాలకు సంబంధించి వినియోగదారులకు రక్షణ కల్పిస్తుంది. ప్రస్తుత మార్కెట్ మాయాజాలంలో వినియోగదారులు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ మేరకు వినియోగదారులు,ప్రజలు కొనుగోలు చేయు సమయంలో అవి ప్రభుత్వ గుర్తింపు పొందాయ, వాటి తుకాలు, ఆ వస్తువుకు వినియోగ సమయం ఉందా, ఐఎస్ఐ గుర్తింపు కలిగి ఉందాలేదా అనే పలు అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ వినియోగించుకునే వస్తువులు సరైనవి కాదా అని వాటిపై గుర్తింపు ఉందా లేదా అని చూడండి. అలాగే వినియోగించు సమయంలో అన్ని రకాల వాటిని గుర్తించి వాటిని మరి తెలుసుకుని ప్రశ్నించే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉంటుంది, ప్రజలు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు, అనంతరం సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని,32 మంది బలిదానాలతో నిర్మించిన ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేయడానికి పూను కుంటున్నారన్నారు. బడ్జెట్లో 11,400కోట్ల రూపాయలు మాత్రమే కేటాయింపులు చేసి తాత్కాలికంగా ఉపశమనం కలిగించేటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, విశాఖ ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించకుండా నష్టాల ఊబిలోకి నెట్టి తెగ నమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారని, పోక్సో కంపెనీకి, ఆర్థిక అరాచకవాది అదాని సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వం రంగంలో ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి నిరసన చేపట్టామన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణను ఆపకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలెదుర్కొంటారని హెచ్చరించారు.

ఖాళీ గదులపై నిర్లక్ష్యం..!

విశాలాంధ్ర-కనేకల్ : గ్రామంలోని పంచాయతీ వారికి సంబంధించిన ఈ గదులు హరిజనవాడకు వెళ్లే దారిలో ఉన్న వాటర్ ట్యాంక్ దగ్గర ఈ ఖాళీ గదులు ఉన్నవి. కొన్ని సంవత్సరాల క్రిందట ఇక్కడ ఖాళీగా ఉన్న స్థలంలో గ్రామపంచాయతీ వారు ఈచోట నందు మాంసపు మార్కెట్ దుకాణాలు ఏర్పాటు చేయాలని ఇక్కడ ఈ గదులను కట్టించారు. గదులన్ని నిరూపయోగంగా ఉన్నాయని గదులు వినియోగంలో లేవని కనీసం వేరే దుకాణాలు కూడా ఎవ్వరూ పెట్టలేదు. సంవత్సరాలు గడుస్తున్నా ఎవరు ఇక్కడకు రావడం లేదు వీటి పైన పంచాయతీ వారు కూడా ఎలాంటి స్పందన లేదు ఆదాయం లేదని పంచాయతీ అధికారులు కూడా వీటిని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ఈ గదులను వినియోగంలోకి తీసుకురావలని ప్రజలు కోరుతున్నారు.

ఓబుళాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని ఓబులాపురం సమీపంలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఉదయం నుంచి అమ్మవారుకు కుంకుమార్చన, గంగపూజ గోపూజ తదితర ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘుస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-గుత్తి : పట్టణం రాజీవ్ గాంధీ కూడలి వద్ద జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, బలిజ సంఘం నాయకులు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన సైనికులు కేక్ కట్ చేసుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోరంట్ల నాగయ్య, చిరంజీవి ఫ్యాన్ సీనియర్ అభిమాని అశ్వ నాగప్ప, జింక హేమంత్, బసినేపల్లి రంగ కుళ్లాయప్ప, హరీష్, కార్తీక్, చక్రి, యజ్ఞేశే హరి,ఖాజా, షేక్షావలి, సందీప్, స్టీఫెన్, ఆమదాల రమేష్, బలిజ సంఘం నాయకులు బండి సత్య, బజాజ్ రవి,హరి బిజెపి నాయకులు రంగరాజు, నూర్ హుసేన్, భాష,షేక్ వలితదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని సంజీవ్ నగర్ రెండవ రోడ్డులో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం జనసేన పార్టీ రాయలసీమ ఎలక్షన్ జోన్ మెంబర్ ఆటో ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదటగా జనసేన పార్టీ రాయలసీమ ఎలక్షన్ జోన్ మెంబర్ ఆటో ప్రసాద్ జనసేన పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం జనసేన పార్టీ సమీపంలో ఉన్న స్కూల్ విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు అల్తాఫ్, కాశి విశ్వనాథ్, సోము, షేక్ కరీం, సాధక్, సాదిక్ మహమ్మద్ జనసైనికులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ప్లంబర్స్ యూనియన్‌లో.. బగ్గుమన్న విభేదాలు

- ఎవరిది ఒరిజినల్.. ఎవరు డూప్లికేటో తెల్చుకుందాం
- ప్లంబర్స్ భూమంతా మీ జాగిర్ అనుకున్నారా
- మీరు నిజాయితీపరులైతే ప్లాట్ల గోల్మాల్ పై విచారణకు సిద్ధమా
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన వ్యతిరేకవర్గం

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం ప్లంబర్ యూనియన్ లో విభేదాలు బగ్గుమన్నాయి. తోటి యూనియన్ లోని ప్లంబర్స్ ను పక్కనపెట్టి డబ్బుల కోసం తమ కేటాయించిన ప్లాట్లను తమ కుటుంబ సభ్యుల పేరిట తీసుకోవడమే కాకుండా, మిగిలిన ప్లాట్లను సైతం ఇష్టారాజ్యంగా అమ్ముకొని అక్రమాలకు పాల్పడ్డారంటూ కమిటీలోని ముగ్గురు వ్యక్తులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం ప్లంబర్స్ యూనియన్ లోని వ్యతిరేక వర్గం అంతా ఏకమై తమకు జరిగిన అన్యాయం పై తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ సందర్భంగా వ్యతిరేక వర్గ నాయకులు గోవిందరాజులు, భాష, ఆ భూమి యజమాని నారాయణస్వామిలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ప్లంబర్ యూనియన్‌లో నాయకులమని చెప్పుకుంటున్న సురేంద్ర, రాజు, లతీఫ్‌లు తోటి ప్లంబర్స్‌ను చిత్రహింసలు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. రోజూ కష్టపడితే గాని కడుపు నిండని మాలాంటి పేద ప్లంబర్ నుంచి లక్షలాది రూపాయలు డబ్బులు డిమాండ్ చేయడంతో మా వల్ల కాదు అన్నందుకు యూనియన్ నుంచి తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇస్తే చాలు ప్లంబర్స్ కాకపోయినా పట్టాలు యదేచ్ఛగా అమ్మేసుకుని అసలైన, అర్హులకు మొండి చేయి చూపారని వారు విలపించారు. యూనియన్ తరపున మేమంతా కోర్టుకు వెళ్లామని కేసు కోర్టులో ఉండడంవల్ల అప్పటి నుంచి మౌనంగా ఉంటే ఆ యూనియన్ లోని ముగ్గురు వ్యక్తులు లోపాయికారి ఒప్పందాన్ని కుదుర్చుకొని తమకే తెలియకుండా ఆ స్థలాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని దాదాపు 40 ప్లాట్లు తమ బంధువులు స్నేహితులు తమ కింద పనిచేసే వారికే కాకుండా సహకరించిన కొందరు రాజకీయ నాయకులు సైతం పట్టాలిచ్చారని వారూ విమర్శించారు. అలా ఎవరు పడితే వారికి ఇవ్వడానికి మీ సొంత జాగీర్ కాదని వారు ప్రశ్నించారు. మీరు నిజాయితీ పరులైతే పట్టాల పంపిణీలో ఎవరెవరికి ఇచ్చారు విచారణకు సిద్ధమా అంటూ వారు ఛాలెంజ్ విసిరారు. ఆ పట్టాలు పొందిన వారిలో ఎవరు ఒరిజినల్‌లో ఎవరు డూప్లికేటో తేల్చుకుందామంటూ సవాలు విసిరారు. అంతేకాదు మీరు రండి, మేము వస్తాం ఎవరు నిజమైన ప్లంబరో ఫీల్డ్ లోకి వెళ్లి పనిచేస్తే తెలుస్తుందని వారు సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుతం 76 ప్లాట్లు మంజూరు చేస్తే అందులో నిజమైన వారు 20 మందికి మించి లేరని, మిగతావన్నీ ఎలా అడ్డదారి వెళ్ళాయో పట్టణ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఇప్పటికైనా మీ అవినీతి బాగోతం బయటకు పడక ముందే మీరు బినామీ పేర్లతో దోచుకున్న పట్టాలను వెంటనే వెనక్కి ఇవ్వాలని లేదంటే తాము క్షేత్రస్థాయిలోకి పోరాటం చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్లంబర్స్,నాయకులు, గోవిందరాజు, లక్ష్మీనారాయణ,రామక్రిష్ణ, నాగేంద్ర,సుబ్బయ్య, చిన్న, నాగరాజు, ఆంజనేయులు, మసూద్,తాజ్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

బస్సులలో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: మార్చి 17 నుంచి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పల్లె వెలుగు బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని జిల్లా ప్రజా ప్రవాహన అధికారి మధుసూదన్ తెలిపారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేషం మహేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షల సమయంలో విద్యార్థులు హాల్ టికెట్ చూపించి పల్లె వెలుగు బస్సులలో మాత్రమే ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పండం బాధాకరమన్నారు. కొన్ని గ్రామాలలో పల్లెవెలుగు బస్సులు సరైన సమయానికి వెళ్లడం లేదని,ఎక్స్ ప్రెస్ బస్సు లే అధికంగా అందుబాటులో ఉన్నాయన్నారు.దీనివల్ల విద్యార్థులు పరీక్షలకు ఆలస్యంగా వెళ్లే అవకాశం ఉందని విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేరన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజా రవాణా అధికారి పదవ తరగతి విద్యార్థి హాల్ టికెట్ చూపించి ప్రతి బస్సులో ఉచితంగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) తరఫున కోరుతున్నామన్నారు.పదవ తరగతి విద్యార్థి ఏ బస్సు ఎక్కిన పరీక్ష సెంటర్ వద్దకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఘనంగా హోలీ సంబరాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రశాంతి నిలయంలోని ఘనంగా హోలీ సంబరాలు శుక్రవారం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాలును సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని దేశ విదేశాలకు చెందిన భక్తులు భారీగా తరలి రావడంతో పుట్టపర్తి పురవీధులు కిటకిటలాడుతున్నాయి. సత్యసాయి నామస్మరణతో ప్రశాంతి నిలయం మార్మోగుతోంది. హోలీ సందర్భంగా సత్యసాయి మహాసమాధిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సత్యసాయి భక్తులు సాయి కుల్వంత్ సభ మందిరంలో సామూహిక భగవద్గీత పారాయణం చేసి గీత విశిష్టతను తెలియజేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో గంటపాటు జరిగిన ఈ భగవద్గీత పారాయణ ఘట్టాన్ని తిలకించిన భక్తజనం ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయారు. జార?ండ్ రాష్ట్రానికి చెందిన సత్యసాయి భక్తులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో చూపరులను మంత్రముగ్ధులను చేశారు.

మధూడి పాఠశాల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - అగళి: ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 26 న శివరాత్రి పర్వదినాన అభయ నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ 60గ్రాండ్ టెస్ట్‌లో మధూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు 7మంది ఉమ్మడి జిల్లా టాపర్‌గా ప్రతిభ కనపరచారు. ప్రథమ ర్యాంకు వి చందన 60 మార్కులకు 55 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవగా ద్వితీయ ర్యాంకు కే.విశ్వనాథ్,తృతీయ ర్యాంకు ప్రణీత్,నాలుగవ ర్యాంకు నేహా రెడ్డి, 7వ ర్యాంకర్ డి.దర్శిని వై. నందుశ్రీ, సి.లక్ష్మి నిలిచారు. ఈ పాఠశాల నుంచి మొత్తం 11 మంది విద్యార్థులు టెస్ట్ కు హాజరు కాగా 7 మంది ఉత్తమ ప్రతిభ కనపరచడం పట్ల ఎంఇఓ చంద్రశేఖర్ నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్ గణిత ఉపాధ్యాయులు ప్రభురాజు సైన్స్ ఉపాధ్యాయులు తిమ్మప్ప,చిత్రాలింగప్ప ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

షెడ్లను తొలగించండి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో ఉన్న వెజిటేబుల్ మార్కెట్ నందు షాపుల ముందు అనధికారికంగా వేసుకున్న షెడ్లను రెండు రోజులలో తీసివేయాలని షాపుల యజమానులకు శుక్రవారం ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస రావు, మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ జే.వి. అనిల్ కుమార్, సీనియర్ నాయకులు నాగరాజు, డి.ఈ.ఈ. మోహన్, టి.పి.ఎస్. అలివేలమ్మ, టీడీపీ నాయకులు తోపాటు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుండి ఒంటి పూట బడులు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణము, రూరల్ పరిధిలో ఉండే ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు నేటి నుండి ఏప్రిల్ 23వ వరకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి,గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒంటి పూట బడులు (మార్నింగ్ స్కూల్) ఉదయం 7:45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల30 నిమిషాల వరకు పాఠశాలను నిర్వహించాలని తెలిపారు. ఎండాకాలం అధికంగా ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధలు కనపరచాలని తెలిపారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తగిన సూచనలు, సలహాలు తప్పక ఇవ్వాలని తెలిపారు. పాఠశాల అయిపోయిన తర్వాత ఎటువంటి అదనపు తరగతులు నిర్వహించరాదని వారు తెలిపారు. అలా నిర్వహిస్తే ఆ పాఠశాల హెడ్మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకోబడునని వారు తెలిపారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా ఒంటిపూట బడులను తప్పక అమలు చేయాలని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులకు సర్క్యులర్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఎండ అధికంగా ఉన్నందున, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

వినికిడి యంత్రాల పంపిణీ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామగిరి: నియోజకవర్గంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉండకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కేంద్రంలో దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రెండవ రోజు ఉచిత వినికిడి యంత్రాలను ఎమ్మెల్యే పరిటాల సునీత ఉచితంగా పంపిణీ చేశారు. వినికిడి లోపం ఉన్న విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి పరీక్షలు చేయించుకుకోగా లోపం ఉన్న వారికి వినికిడి మిషన్లను అందించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ దీన దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లో 26 క్యాంపులు నిర్వహించారని.. 27వ క్యాంప్ రామగిరిలో ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతంలో పేదలు వినికిడి లోపం ఉన్నా ఎంతో ఖర్చు చేసి యంత్రాలు తెచ్చుకునే శక్తి లేక అలాగే ఉండిపోవడంతో విద్యార్థులు దీని వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఉచితంగా రూ. వేలు విలువ చేసే మిషన్లు అందించడం అభినందనీయమన్నారు. ఈ మిషన్లను వినికిడి శక్తిని బట్టి ఇచ్చి ఉంటారని, వృథాగా పడేయవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

అదనపు నిధులతో మరింత ఊరట

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం రూరల్ మండలంలో పేదలకు ఇంటి కలను నేటి ప్రభుత్వం నిజం చేస్తుందని, అదనపు నిధులతో మరింత ఊరట కలుగుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం రూరల్ మండలంలో గృహ నిర్మాణం ప్రారంభించిన, కానీ ఇంకా పూర్తికాని పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆశాజనకమైన నిధులతో ఊరట కలిగిస్తోంది అని, ప్రధానమంత్రి అంత్యోదయ యోజన (పీఎంఆర్వై) కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి అదనపు నిధులు మంజూరు చేయబడినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ టీఎస్ చేతన్ తెలపడం జరిగిందన్నారు. ధర్మవరం మండల పరిధిలో మొత్తం 367 మంది లబ్దిదారులు ఉండగా, ఎస్సీ-76 మంది, ఎస్టి -24 మంది, బిసి-267 మంది లబ్దిదారులుగా గుర్తించబడిందన్నారు. మార్చి నెల 15 నుంచి 23 వరకు, ఏఈ హౌసింగ్ అండ్ ఇంజనీరింగ్ సిబ్బంది, సచివాలయ అధికా రులు ఇంటింటికీ తిరిగి తనిఖీలు చేసి, అర్హులైన లబ్దిదారుల ఇంటి ఫోటోలు తీసి, నిర్మాణ స్థితిని నమోదు చేయడం జరుగు తుందన్నారు. ఎఫ్టిఓ (ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్) విడుదలకు ఇంటి నిర్మాణంలో ఈ అంశాలు తప్పనిసరి ఉంటాయన్నారు. అందులో ఇంటి లోపల, బయట ప్లాస్టరింగ్ పూర్తి చేయాలి అని, ఫ్లోరింగ్ ,రెండు ఇంకుడు గుంటలతో టాయిలెట్ నిర్మాణం పూర్తవాలి అని, తలుపులు, కిటికీలు బిగించి, ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేయాలి అని తెలిపారు. లోపల,బయట పెయింటింగ్ పూర్తి చేయాలి అని తెలిపారు. ఈ అర్హతల ఆధారంగా మార్చి 20వ తేదీన మొదటి ఎఫ్‌టిఓ విడుదల చేసి నిధులు అందజేయనున్నారు అని తెలిపారు. లబ్దిదా రులందరూ తమ కుల ధ్రువీకరణ పత్రాలు, పొజిషన్ అండ్ ఇన్కమ్ సర్టిఫికెట్లు, “మీ సేవ”లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏ సమస్య వచ్చినా ధర్మవరం తహసీల్దార్ కార్యాలయం 7రోజుల్లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఈ హౌసింగ్ అండ్ దేర్ స్టాఫ్ ధర్మవరం సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మా స్థలంలో ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశారు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మండల పరిధిలోని కొనుటూరు పొలంలో సర్వేనెంబర్ 546లో 2005లో 3.5 ఎకరాలు పెన్సింగ్‌ను అక్రమ దారులు ధ్వంసం చేశారని బాధితులు పోలా వెంకటనారాయణ, పూల రంగయ్య, పోలా ప్రభాకర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది ఇతరులతో కలిపి జిపి చేయించుకున్నామని స్థలంలోకి రావడం జరిగిందని, తాము కోర్టు నుంచి కమిషన్ వేయించి సర్వే చేయించుకోవాలని బోర్డును పాతడం జరిగిందన్నారు. తాము సబ్ డివిజన్ కూడా చేయించినా కూడా ఆ స్థలాన్ని కొందరు కబ్జా చేయాలని ఈనెల 5వ తేదీన కొందరు వచ్చి మా స్థలంలో వేసిన పెన్సింగ్లు బోర్డును జెసిబితో ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపేట ఆది ఈ స్థలాన్ని వేరే వారితో జిపి చేయించుకున్నారని ఆయన పంపితే ఇక్కడికి వచ్చామని చెప్పినట్లు బాధితులు తెలిపారు. మాపై బెదిరింపులు కూడా దిగడం జరిగిందని, ధ్వంసం చేసిన గస్తీ ఓంకార్ చంద్రశేఖర్ గోకుల గణేష్ కిరణ్ కుమార్ దస్తగిరి మనోహర్ వీరితోపాటు మరికొందరిపై టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మంత్రి సత్య కుమార్ డిస్టిక్ కూడా తీసుకొని వెళ్తామని తెలిపారు. అన్ని ఆధారాలు మా మా దగ్గర ఉన్నాయని వారు తెలిపారు. న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడుతామని బాధితులు తెలిపారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో శుక్రవారం జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రమణ, ప్రోగ్రాం కమిటీ మెంబర్ అగ్గి శ్రీనివాసులు జెండా ఎగురవేసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మనోహర్, లక్ష్మణ మూర్తి, డీలర్ ఆంజనేయులు, వెంకటాద్రి, కిరణ్, గోపినాథ్,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ధర్మవరం పర్యటన

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 15, 16వ తేదీలలో రెండు రోజులు పాటు ధర్మవరం పట్టణంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వారి పర్యటన వివరాలను ఎన్డీఏ కార్యాలయ, నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ ఉదయం 08:30 నుండి 09 30 గంటల వరకు ధర్మవరం కొత్తపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన స్వచ్ఛభారత్, మున్సిపల్ కార్మికులతో పరస్పర చర్చ కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం,మధ్యాహ్నం 12:30 నిమిషాలకు ముదిగుబ్బ మండలం మలకవేముల హంద్రీనీవా కాలవలోని లైనింగ్ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మధ్యాహ్నం 2:00 గంటలకు బత్తలపల్లిలో కొత్తగా నిర్మించినటువంటి బిసి హాస్టల్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు అన్నారు. అనంతరం 16వ తేదీ ఆదివారం ఉదయం 10:30 నిమిషాలకు బత్తలపల్లిలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం,మధ్యాహ్నం 12:30నిమిషాలకు బత్తలపల్లి మండలం అప్రాచెరువు గ్రామంలో ఏర్పాటుచేసిన 24/7 పవర్ సప్లై అప్‌గ్రేడేషన్ కార్యక్రమం,మధ్యాహ్నం 2:00 గంటల నుండి 3:00 గంటల వరకు ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ మహిళా నేతలతో ఏర్పాటుచేసిన సమావేశం,మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:00 గంటల వరకు ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశం . (వేదిక: ఎన్డీఏ కార్యాలయం, ధర్మవరం),సాయంత్రం 4:00 గంటల నుండి 4:30 నిమిషాల వరకు ఎన్డీఏ కార్యాలయంలో గాయత్రి బ్రాహ్మణ సంఘం వాళ్లతో ఏర్పాటుచేసిన సమావేశం,సాయంత్రం 4:30 నిమిషాల నుండి 5:00 ఐదు గంటల వరకు ఎన్డీఏ కార్యాలయంలో వైద్యాధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొంటారు అని తెలిపారు. కావున మంత్రి పర్యటన కార్యక్రమాలకు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. ఫైరోజా తనిఖీ చేశారు. శుక్రవారం ఆమె మున్సిపాలిటీ పరిధిలోని మూర్తిపల్లి, నిజాంవలి కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్లను తనిఖీ చేశారు.అనంతరం బ్లడ్ బ్యాంకు,లేబర్ వార్డులను తనిఖీ చేశారు. ఏరియా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల పై ఆమె సంతృప్తిని వ్యక్తం చేస్తూ చేశారు. శిల్ప నర్సింగ్ హోమ్ లో అవసరమైతేనే సిజేరియన్ నిర్వహించాలని,స్కానింగ్ సెంటర్ విజిట్ చేసి,లింగస్థ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు ఓ ఆర్ ఎస్ కార్నర్ తో పాటు త్రాగునీటి వసతి కల్పించాలని తెలిపారు.త్వరలో జరిగే 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద తప్పని సరిగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా.నాగేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ హుస్సేన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పోరాడుతాం..

ప్లంబర్స్ నూతన కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో సిపిఐ,ఏఐటీయుసి ఆధ్వర్యంలో ప్లంబర్స్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా ఎర్రంశెట్టి రమణ, అధ్యక్షులుగా గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ (కాలనీ), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, తేజ్, నాగేంద్ర, మన్సర్, రామసుబ్బయ్య,సహాయ కార్యదర్శులుగా శివయ్య, చిన్న, మస్తాన్, సురేంద్ర, కమిటీ సభ్యులుగా సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఇమామ్ సాబ్, బాలయ్య, దిలీప్ కుమార్, కాశి, ఆంజనేయులు, శివయ్య, లోకేష్, మధు, శ్రీకాంత్, చంద్రశేఖర్ , నూరుద్దీన్, రామాంజనేయులు, సుబ్బయ్య, ద్వారక, కమిటీ సభ్యులుగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ప్లంబర్స్ కమిటీ అభివృద్ధికి, ప్లంబర్స్‌కు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సిపిఐ ఏఐటియుసి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్లంబర్స్ నూతన కమిటీకి ఏసమస్య వచ్చినా తాము ముందు ఉంటామని, సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంతోనూ అధికారులతోనూ సమన్వయంతో పోరాడుతామని తెలిపారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీవారి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ఈవో వెంకటేశులు, అడ్హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ లు భక్తాదులు, దాతలు, ఆలయ హరాక్ కమిటీ తరఫున చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ గావించారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో కళ్యాణ మహోత్సవ వేడుకలు భక్తాదులను భక్తి వాతావరణంలో ఇనుమడుంప చేసింది. సేవాకర్తలుగా ఇంద్రాణి గుర్రం శ్రీనివాసులు నవ్య శ్రీ గుర్రం బాలాజీ ఐశ్వర్య గుర్రం సుదర్శన్ గుర్రం హరి నారాయణ వ్యవహరించడం జరిగింది. వీరికి చైర్మన్, ఆలయ ఈవో వీరి పేరిటన ప్రత్యేక అర్చనలు పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలో ప్రత్యేక ఆహ్వానిత దంపతులుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. చైర్మన్, ఆలయ ఈవో మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు రాష్ట్ర సుభిక్షంగా, రాష్ట్ర ప్రజలు సుఖవంతంగా ఉండాలన్న ఉద్దేశంతో ధర్మారం పట్టణంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి వ్యక్తి దాన గుణమును, దైవ సేవను అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం శ్రీ అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తనలు భక్తాతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంతో ఈ వేడుకలు ముగిశాయి.

ప్రతి గ్రామంలో స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర కార్యక్రమం అధికారులందరూ సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ నేడు శనివారం జిల్లా అంతట ఈ కార్యక్రమం చేపట్టాలని, ఆ వివరాలను ప్రభుత్వం రూపొందించిన యాప్ నందు నమోదు చేయాలని తాహసిల్దార్లకు సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని విక్రయాలను సైతం అరికట్టాలన్నారు. భూమిలో కుళ్లిపోయే వస్తువులు మాత్రమే వాడాలన్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రతి కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, కాయగూరల మార్కెట్, మార్కెట్ యార్డులు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక కేంద్రాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు ప్రధాన కూడళ్ళలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కాలుష్యం, పర్యావరణం, పరిశుభ్రత పై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

నవ నారసింహ క్షేత్రాల్లో ప్రసిద్ధిగాంచిన

ఖాద్రీ దివ్య క్షేత్రం

విశాలాంధ్ర-కదిరి టౌన్: ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న నవ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న.. దివ్య క్షేత్రం కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సుమారు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ క్షేత్రంలో సాక్షాత్తు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు భక్త ప్రహ్లాద కొలువై ఉన్నారని భక్తుల నమ్మకం. ప్రహ్లాద సమేత లక్ష్మీ నరసింహ స్వామి కొలువై ఉన్న ఈ దివ్య క్షేత్రం అత్యంత ప్రాచీనమైనది. ఇక్కడ స్వామి వారు స్వయంభువుగా వెలసి ఉన్నారన్నది ప్రసిద్ధి. ప్రహ్లాద సమేత స్వయంభుగా వెలసి ఉన్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము. 13 వ శతాబ్దంలో వెలసిన ఈ ఆలయం శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. నవ నరసింహుని క్షేత్రములలో కెల్లా అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవములు మార్చి తొమ్మిదో తేదీ నుండి మొదలై 23 మార్చి వరకు 15 రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. ప్రతిరోజు ఉదయం, రాత్రి వివిధ అలంకరణలతో దేవ దేవుడు ముస్తాబై భక్తులకు దర్శనమిస్తారు. బ్రహ్మోత్సవాల్లో కల్యాణోత్సవం తరువాత సింహ వాహనం, హనుమంత వాహనం, ప్రజా గరుడ సేవ, ఐరావతం సేవ తరువాత అత్యంత ప్రసిద్ధి గాంచినది బ్రహ్మ రథోత్సవం (తేరు). లక్షల మంది భక్తులు వేడుక చూడ్డానికి ఖాద్రీ క్షేత్రానికి వస్తారు. తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా ఇతర రాష్ట్ర ప్రజలు లక్షల్లో వస్తారు. కృతయుగం నుండి భక్తుల పాలిట కొంగు బంగారంగా, ఆశ్రీత కల్పవృక్షం అయిన, శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అతి పవిత్రమైన, అద్భుతమైన బ్రహ్మోత్సవాలు ధ్వజారోహన కార్యక్రమంతో ప్రారంభం అయ్యాయి., భక్తులకు, అఖండమైన పుణ్యఫలంతో ఆనందాన్ని భోగాన్ని ప్రసాదిస్తూ లోక కల్యాణం కోసం బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, సకల దేవతలకు, యక్షులు, కిన్నారులు, గంధర్వులు, మహర్షులు, పితృ దేవతలు, చరాచర సృష్టికి నిలయం అయిన ముల్లోకములకు గరుత్మంతుడు ధ్వజారూరుడై శుభారంభాన్ని సూచిస్తూ ఆహ్వానము తెలియజేసే వైదిక ప్రక్రియ ఈ ధ్వజారోహణం. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా మన రాష్ట్ర ప్రజలే కాకుండా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు స్వామి వారిని అమితంగా దర్శించుకొంటారు. స్వామి వారి ఆశీసులు తీసుకుంటే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. అందుకే లక్షల మంది స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకుంటారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మండలంలోని పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి రాసేటటువంటి విద్యార్థులకు ఐదు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు కే. జాన్ రెడ్డప్ప, కే గోపాల్ లు తెలిపారు, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఏ బి సెంటర్లు శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ పాఠశాలలను కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోరంట మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్నటువంటి విద్యార్థులు సుమారు 1170 మంది ఈ పరీక్షలకు హాజరవుతు న్నారన్నారు. అలాగే పైన తెలిపిన ఐదు పరీక్ష కేంద్రాలకు 67 మంది నీ ఇన్విజిలేటర్‌గా ప్రతి సెంటర్కు చీఫ్ సూపరింటిండేంట్ డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. అలాగే ప్రతి సెంటర్లో కూడా పరీక్షలు రాసేటటువంటి విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసువారి సహాయ సహకారాలతో పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు అవుతుందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతాయని విద్యార్థిని విద్యార్థులు సౌకర్యంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 15, మార్చి 2025

కల్యాణ మహోత్సవంలో ఎంపీపీ దంపతులు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ దంపతులు బొంబాయి ఉమాదేవి, వైసీపీ సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్,కుటుంబ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు,ఉపేంద్ర నాయుడు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనారోగ్యంతో సచివాలయ కానిస్టేబుల్ మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం వై.రాంపురం సచివాలయంలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ నర్మదా (32) అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. కానిస్టేబుల్ మృతి పట్ల మండలంలోని సచివాలయ ఉద్యోగులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వైభవంగా ఎల్లమ్మ తల్లి గంగపూజ, హోలీ జాతర

విశాలాంధ్ర-కనేకల్ : గ్రామంలో అర్ధనారీశ్వరులైన ఉలిగమ్మ అవ్వలు వారు అందరూ కలిసి శ్రీ ఎల్లమ్మ తల్లికి గంగపూజ నిర్వహించారు. శ్రీ ఎల్లమ్మ పూజ కోసం కోసం మాల్యం హగరి నది వద్దకు వెళ్ళి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.హగరి నది నుండి రాంనగర్ వరకు ప్రధాన రహదారి మీదుగా ఉలిగిమవ్వల భక్తులు అందరూ నాట్యం ఆడుతూ హెూలీ రంగురంగుల నీళ్లతో జల్లుకుంటూ చిందులు వేస్తూ భక్తితో వేడుకుంటూ అమ్మవారికి డప్పు వాయిద్యలతో పురవీధువుల గుండా ఊరేగింపు నిర్వహించి ఘనంగా పూజల కార్యక్రమాలు నిర్వహించారు.

సక్రమంగా విధులు నిర్వహించండి

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఫిట్టర్లు వాటర్ మెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ వేసవి కాలంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని వార్డులలో వాటర్ లీకేజ్ లు ఎక్కడెక్కడ ఉన్నాయో పరిశీలించి, ఆ లేకేజ్ లను అరికట్టి నీటి సమస్యలు లేకుండా చేయాలని, అన్ని వార్డులలో కొళాయి నీరు పంపిణీ చేయాలని, మద్యం సేవించి విధులను నిర్వర్తిస్తున్నట్టు తెలిస్తే, వారిపైన తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ. మోహన్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏఈ. శంకర్, టీ.ఓ. ఆనంద్ రాజు, ఫిట్టర్లు వాటర్ మెన్ లు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-లేపాక్షి : ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజా సమస్యలపై జనలేని పోరాటం చేస్తూ నేడు ప్రజా సంక్షేమాన్ని ప్రతి గ్రామానికి అందజేస్తున్న రాష్ట్ర జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర భద్రతలో ఓ బుల్లెట్ గ్రూపుల నిలిచాడని లేపాక్షి జనసేన ఈడిగ బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని లేపాక్షి బస్టాండ్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం కేకును కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి గరుడసేవ

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సాయంత్రం పౌర్ణమి గరుడసేవ వేడుకలను ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్చక్కు కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, దాతలు, భక్తదుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించే విధంగా పట్టణములోని ఈ ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ గరుడ సేవలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీలక్ష్మిచెన్నకేశవ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూల అలంకరణతో అలంకరించి గరుడ వాహనములో ఆశీస్సులు చేశారు. అనంతరం దాతలైన నాగరత్నమ్మ, చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, అఖిల, శ్రీలక్ష్మి, ఆదిత్య, అనూష,అద్వైత్‌ల పేరిటన ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం చైర్మన్, ఆలయఈవో సాంప్రదాయ పద్ధతిలో వారిని ఘనంగా సన్మానించారు. తదుపరి అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంది. తదుపరి మహిళ సంఘం వారిచే కోలాట ప్రదర్శన కూడా అందర్నీ ముగ్ధుల్ని చేసింది. ప్రతినెల పౌర్ణమి గరుడ సేవలను దాతల సహాయ సహకారంతో నిర్వహిస్తున్నామని, ఇందుకు దాతలకు ఆలయం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి పూజలు..

విశాలాంధ్ర-గుంతకల్ : పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని కసాపురం రోడ్డులోని భవాని గుడి వెనుక కాలనీలో వెలసినటువంటి శివాలయానికి శుక్రవారం విశ్వహిందూ పరిషత్ హిందువులు అందరు కలిసి ఆలయ అర్చకులు లోక్ నాథ్ శర్మా చేతుల మీదుగా శివుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగుల విగ్రహానికి కూడా ప్రత్యేక పూజలు చేశారు.శివుడి విగ్రహం వద్దకు కాలనీవాసులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివనామస్మరణతో ఆలయం వద్ద మార్మోగింది. ఆలయం వద్ద ఉన్న రావి చెట్టు వద్ద పూజలు చేసి ప్రాంగణం కళకళలాడింది. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్ ,బిజెపి పట్టణ కార్యదర్శి రాజు, విశ్వ హిందూ పరిషత్ మండల కార్యదర్శి బిందు ,దుర్గా వాహిని సంయోజక్ ప్రమీల,దుర్గా వాహిని సహా సంయోజక్ అశ్విని,విశ్వహిందూ పరిషత్ సభ్యులు విశ్వనాథ్,బిజెపి మహిళా రాష్ట్ర కార్యదర్శి వనగుంది విజయలక్ష్మి, కడిమెల్ల మునిరాజు, వెంకట రాఘవేంద్ర, సింగంశెట్టి విశ్వనాథ్,విజయలక్ష్మి,సుందర్, కొలిమి వీరేష్ ,తిర్లోక్,గుజిరి వెంకటేష్ ,గుజరి సురేష్, బోయ వెంకటరాముడు,కురువ హరి, తలారి ఆనంద్,శివన్న,రామ్ బీమ్, పాల్గొన్నారు. భక్తులకు ఆలయం వద్ద తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా కాముని దహన కార్యక్రమం

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణంలోని భావసర క్షత్రియ సమాజ్ దబ్బిదార్ ఫిర్కా ఆధ్వర్యంలో కామునిపౌర్ణమి సందర్భంగా మెయిన్ బజార్‌లోని భీమునిపల్లి వారి ఇంటి ముందు, రంగసుభే ఫిర్కా వారు ఉట్లమాను దగ్గర పురోహితుల పూజలు చేసిన అనంతరం రాత్రి 10.30గంటలకు కాముని దహనం చేశారు. తొలుత పాండురంగస్వామి దేవాలయంలోనూ ముత్యాలమ్మ గుడిలోనూ పూజలు చేశారు. మంగళ వాయుధ్యాలతో వెళ్లి కామున్ని దహనం చేశారు. బారీ ఎత్తున మహిళలు పాల్గొనడం విశేషం ఎంతో భక్తి శ్రద్దలతో అట్టహాసంగా ఆనందగా దహన కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా స్థాయి ఎడ్ల బండ్ల పోటీలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని కరావులపల్లి తాండ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి,శివుని విగ్రహం ,సీతారాముల దేవాలయం వద్ద గత 20 సంవత్సరాలుగా జరుగుతున్న శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జరిగే ప్రత్యేక వేడుకల్లో భాగంగా జిల్లాస్థాయిలో ఎడ్ల బండ్ల పోటీల కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త సునీత శంకర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కరావులపల్లి తండాలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో శంకర్ లాల్ నాయక్ తో పాటు గంపల రమణారెడ్డి, పాలే జయరాం నాయక్, రాజేష్ నాయక్,సర్పంచ్ సరోజ నాగే నాయక్, చింత రామచంద్రారెడ్డి, వాసు నాయక్, రవి నాయక్, వెంకట శివారెడ్డి, కన్నా రెడ్డి, ముసలి రెడ్డి, ఖాజాపురం నారాయణ స్వామి, చింతా భాస్కర్ రెడ్డి, టీచర్ శివయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సునీత శంకర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 6న జరగబోవు ఎడ్లబండ్ల పోటీల కార్యక్రమాలకు శ్రీరామనవమి వేడుకలకు పెద్ద ఎత్తున భక్తాదులు ప్రజలు ఎడ్లబండ్ల పోటీ దారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 70 వేలు, మూడవ బహుమతిగా 50 వేలు నాలుగవ బహుమతిగా 40 వేలు ప్రోత్సాహకరంగా అందజేయనున్నట్లు తెలిపారు. 2 వేల రూపాయలు ఎంట్రీ ఫీజు 5వ తేదీ లోపు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగినాయన చెరువు సర్పంచ్ ఆంజనేయులు, శంకర్ రెడ్డి, శంకర్ నాయక్, గంగాధర్ నాయక్, బూచేపల్లి నాగభూషణ, గోవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వసంతోత్సవాల హోలీ

విశాలాంధ్ర - గుంతకల్ : కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు రాకేష్ స్వామి చెన్నకేశవ స్వామి వారి నేతృత్వంలో ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులచే మహా వైభవంగా శ్రీ మహాలక్ష్మి జయంతి పురస్కరించుకుని మహా వైభవంగా శ్రీ చక్ర లక్ష్మియంత్రమునకు ప్రత్యేకంగా మహిళలతో సౌభాగ్య కుంకుమార్చన పూజలు నిర్వహించి స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రాకారోత్సవముగా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఆనంద ఉత్సవాలతో మహిళలు పిల్లలు పెద్దలు హోలీ వసంతోత్సవ ఉత్సవాలు మహా ఘనంగా కనుల పండుగగా ఆనందోత్సవాలు జరుపుకోవడం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీ నారాయణ అన్న ప్రసాద వితరణలో అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ కొలిచేవారికి కొంగుబంగారమై నిలుస్తున్న దేవస్థానంలో ఈరోజు పౌర్ణమి శుక్రవారం శ్రీ మహాలక్ష్మి జయంతి రావటం విశేషం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు కుంకుమార్చన సేవలో ఆనందోత్సవాలతో వసంతోత్సవాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ ఈరోజు మహిళలు మా కుటుంబాలకు సౌభాగ్యాన్ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలుగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలే ట్రస్ట్ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

కన్నుల పండుగ్గా కళ్యాణోత్సవం, రథోత్సవం

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న స్వామి వారి తిరుణాల 11రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి వేద పండితులు ఆలయ అర్చకులు శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీదేవి, భూదేవి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేద మంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయబద్ధంగా కనుల పండుగగా కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం ఉత్సవ విగ్రహాలను బ్రహ్మరథం పై ఉంచి మధ్యాహ్నం 12 గంటలకు నడిమితేరును చెన్నకేశవ, చెన్నకేశవ అంటూ డప్పు వాయిద్యాలు నడుమ భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. రథోత్సవం సందర్భంగా భక్తులు భారీ గజమాలలను బహుకరించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత రెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, తెలుగుదేశం మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 11రోజుల నుండి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. వైసీపీ సీనియర్ మండల నాయకులు బాల రమేష్ బాబు లక్ష్మీ ప్రియా థియేటర్ బాల చైతన్య, స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు తిరుణాలకు వచ్చిన భక్తులకు విజన్ స్కూల్ విశ్వనాథ్ మిత్ర బృందం చల్లకి మంచినీళ్ల భక్తులకు అందించారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు 100 కేజీల లడ్డు పంపిణీ, స్వామి వారి 1000ఫోటోలు ఉచితంగా పంపిణీ చేశారు. తిరుణాల సందర్భంగా బొమ్మల అంగళ్లు మిఠాయి దుకాణాలు డప్పు వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా తిరుణాల జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఆర్ఐ కిష్టప్ప ఆలయ ఈవో దుర్గ ప్రసాద్, గ్రామ పెద్దలు మద్దాల సుబ్రహ్మణ్యం, బంగారు బాల, తదితరులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా యాడికి సిఐ ఈరన్న, తమ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కైవారం తాతయ్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణ సమీపంలోని గుమ్మయ్య గారి పల్లి వద్దగల మారెమ్మ ఆలయంలో శుక్రవారం కైవారం తాతయ్య జయంతి వేడుకల్లో భాగంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కర్ణాటక ప్రాంతానికి చెందిన ఆధికాయక యోగి స్వామీజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మారెమ్మ గుడి ఆలయ వ్యవస్థాపకులు దేవి స్వామి పరివేక్షణలో ప్రత్యేక పూజలునిర్వహించారు.గోరంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కట్టు మిషన్ గంగాధర్ ప్రమీల దంపతుల ఆర్థిక సాయంతో ఆలయ ప్రాంగణంలో అన్నదానం, మహిళలకు పసుపు, కుంకుమ, జాకెట్ల వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు కట్ల మిషన్ గంగాధర్ ప్రమీల దంపతులు ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజకార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులకు పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కైవారం తాతయ్య జయంతి వేడుకల్లో భాగంగా భజనలు, కైవారం తాతయ్య కీర్తనలు, గో పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అర్చకులు దేవి స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటిస్తూ కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండమ రాజు, సింగిరెడ్డిపల్లి శంకర తదితరులు పాల్గొన్నారు.

కమనీయం నరసింహుడి రథోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గోవింద నామ స్మరణలతో భక్తులు రథోత్సవాన్ని నేత్ర పర్వంగా ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలోని స్వామివారి మూల విరాట్‌కు విశేష అలంకరణ పూజలు జరిగాయి. అనంతరం రథం ముందు వేద పండితులు శాంతి నవగ్రహ హెూమం యోగేశ్వరాధన గణపతి పూజ బలిహరణ కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా రథాన్ని అలంకరించి మహా మంగళహారతి చేశారు.శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి విగ్రహాన్ని ప్రధాన ఆలయం నుంచి మేళ తాళాలతో సమీపాన ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగించారు ముందుగా అర్చకులు లక్ష్మీనరసింహస్వామి మరియు ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను రథంలో కూర్చోబెట్టారు భక్తులు గోవింద నామస్మరణలతో ఆంజనేయస్వామి దేవస్థానం వరకు రథాన్ని లాగారు లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో భాగంగా సీఐ రాజ్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ వీరాంజనేయులు,పోలీస్ సిబ్బందితో గట్టి బందా బస్తే ఏర్పాటు చేశారు ఉత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు,ఏటిఎల్ ఓబులేసు, తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి, ఒక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండు రంగప్ప,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న తెదేపా బిసి సెల్ మండల అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు,పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్,జిల్లా పార్లమెంటు టి.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షుడు బ్యాడగేరి మూర్తి తెదేపా యువ నాయకుడు,మురళి స్కూల్ కరస్పాండెంట్ యోగానంద్ తెదేపా కొ-ఆర్డినేటర్ రామకృష్ణ,బ్రహ్మోత్సవాల్లో పాల్గొ న్నారు.ఈ సందర్భంగా హాజరైన అశేష భక్తులకు పలువురు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు కొండపై దివ్య జ్యోతి దర్శనం : లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం రొళ్లకొండపై వెలిసిన ఉగ్ర నరసింహ స్వామి ఆలయంలో దివ్య జ్యోతి దర్శనం కార్యక్రమంతో పాటు వసంతోత్సవం భక్తులచే ధాన్యం సేకరణ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

హోళి రంగుల కేళి

ప్రత్యేక ఆకర్షణగా జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర

విశాలాంధ్ర - రాప్తాడు : అనంతపురంలో పరిటాల వారి ఇంట హోలీ పండుగ వాతావరణ సందడి కనిపించింది. నిత్యం ప్రజల మధ్య, రాజకీయాలతో బీజీ బీజీగా గడిపే ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ హోలీ పండుగ జరుపుకుంటూ సంతోషంగా గడిపారు. శుక్రవారం ఉదయం అరవింద్ నగర్ లోని తమ నివాసంలో కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పరిటాల రవీంద్ర, పరిటాల అమైరా రవీంద్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ నానమ్మ అయిన పరిటాల సునీతకు రంగులు చల్లుతూ కేరింతలు కొడుతూ కనిపించారు. సునీత కూడా తన మనవడు, మనవరాలుకు రంగులు చల్లుతూ సంతోషంగా గడిపారు. పరిటాల శ్రీరామ్ కూడా అనుచరులకు రంగులు చల్లుతూ ఆనందంగా కనిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని ఆకాంక్షించారు. 'కామ దహనం' చేసి రంగులు చల్లుకుని, ఆనందంతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణంలో ఆనందోత్సాహంతో హోలీ పండుగ

నిర్వహించారు. భావసర క్షత్రియ సమాజ్ రెండు ఫిర్కాల వారు ప్రత్యేకంగా రంగు నీటిని ఎద్దులబండ్లపై రెండు డ్రమ్ములలో రంగుల నీరుతో యువతకు చల్లు కుంటూ కేకలు కేరింతలతో పురవీధుల గుండా సంబరాలు చేసుకున్నారు. రంగు నీటిని చల్లు కుంటూ భజంత్రిలతో పురవీధులలో ఊరేగింపుగా నృత్య ప్రదర్శనతో వెళ్లారు. రంజాన్ మాసపు శుక్రవారం, హోలీ పండుగ ఒకే సారి రావడంతో శాంతిభద్రతల దృశ్యా ఏ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ బందా భస్తును సీఐ యుగంధర్ ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది.

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణములోని శారద నగర్ చంద్రబాబు నగర్ కాలనీ యందు ఘనంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. ఈ హెూలీ పండుగలో రాము నాయక్, తిరుపాల్ నాయక్, సీనా నాయక్ , రంగనాయక్ , సోమల నాయక్, ఎస్బిఐ గోపాల్ నాయక్, రామదాసు నాయక్, గనే నాయక్ తదితర వారి ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, కుటుంబ సభ్యులు హెూలీ పండుగలు జరుపుకున్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గోరంట్ల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, నియోజకవర్గ నాయకులు గొల్ల అనిల్ కుమార్ యాదవ్, వీర మహిళ కావేరి, గుంటిపల్లి నాగేష్ తదితరుల నేతృతంలో పార్టీ ఆవిర్భావ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోరంట్ల పట్టణ బస్టాండ్ వద్ద నుంచి ప్రధాన వీధుల్లో ద్విచక్ర వాహనాలకు పార్టీ జెండాలు కట్టుకొని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, జనసేన జిందాబాద్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో జన సైన్యం మార్మోగించారు. అనంతరం బస్టాండ్ వద్ద జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా తయారు చేయించిన కేకను కట్ చేసి పలువురుకు పంచి పెడుతూ డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలులతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కమ్మవారిపల్లి రాఘవ, నాగేంద్ర, రామాంజి, రమేష్, శ్రీనివాసులు, కమ్మలవాండ్లపల్లి నరేష్, బాబా, గంగరాజు, మహేష్, కావేరి ,మంజు నాథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా నరసింహుని బ్రహ్మ రథోత్సవం

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండల కేంద్రంలో శుక్రవారం భూనీల సమేత లక్ష్మీ నరసింహుని బ్రహ్మ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ ప్రసాద్ తెల్లవారుజాము నుండి అభిషేకాలు అర్చనలు హెూమాలు చేశారు. ఉత్సవ విగ్రహాలను సుందరంగా వివిధ రకాల పట్టు వస్త్రాలతో, అభరణాలతో, రంగురంగుల పుష్పాలతో తీర్చిదిద్దారు.అనంతరం మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు నడుమ స్వామి వారిని ఊరేగిస్తూ బ్రహ్మరథం పై కూర్చుండబెట్టి గోవింద నామస్మరులతో రథం ముందుకు సాగింది, ఈ నేపథ్యంలో భక్తాదులు భక్తులకు వివిధ రకాల స్వల్పాహారాలు, మజ్జిగ ,పానకం, మంచినీరు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసులు, బాలాజీ, కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సందీప్, ఆలయ కమిటీసభ్యులుసుధాకర్,నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత విలువలతో జనసేన పార్టీ

విశాలాంధ్ర-బుక్కపట్నం: నిబద్ధత విలువలతో కూడుకున్న పార్టీ జనసేన పార్టీ అని జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని తేరకూడలి నందు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించడం కోసం పార్టీని స్థాపించి, విలువలతో కూడిన రాజకీయాలను నడుపుతూ, రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటి ఆవిర్భావ సభ జరుపుకోవడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా రాయల్ రమణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి శ్రీనివాసులు, రాయల్ రమణ, సంకు మహేష్, తోట అనిల్ కుమార్, శివ ప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఒంటి పూట బడులు

విశాలాంధ్ర - అగళి : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పాఠశాలలో శనివారం నుండి ఒంటి పూట బడులు నిర్వహించడం జరుగుతుందని ఎంఇఓలు భాస్కర్, చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఉపాధ్యాయులకు హాఫ్ డే లీవ్ వుండదన్నారు.ఉదయం 7-30 కి స్కూల్ కి చేరుకోవాలని మధ్యాహ్నం భోజనం 10 గంటలకు వడ్డించాలని, 10గంటల నుంచి 10-30 లంచ్ బ్రేక్ పాటించాలని వేసవి జాగ్రత్తలో భాగంగా ఎండలో తిరిగేటప్పుడు క్యాప్ ధరించాలన్నారు. వంకలు,బావుల దగ్గరికి ఈతకు వెళుతుంటారు కనుక జాగ్రత్తలు చెప్పాలన్నారు. ఎప్రిల్ రెండవ శనివారం విధిగా పాఠశాల లు నడపాలన్నారు.విద్యా సంవత్సరం ముగింపు సమయం కనుక రికార్డు వర్క్ పెండింగ్ లేకుండా చేయలన్నారు. ఎండిఎం రికార్డు లు సీఎల్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలన్నారు.ఎఫ్.ఎ 4మార్కులు ఆన్ లైన్ పూర్తి చేయాలన్నారు.టీచ్ టూల్ పెండింగ్ వున్నవారు కంప్లీట్ చేసుకోవాలని, ఎస్ఎస్సి ఎగ్జామ్స్ డ్యూటీకి వెళ్లే వారు ఎగ్జామ్ లేని రోజు బడికి హాజరు కావాలన్నారు.15 న మూడవ శనివారం ప్రతి స్కూల్ లో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం జరపాలని, 5ఫోటోలు యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి టీచర్ తప్పనిసరిగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రోగ్రాం అన్ని స్కూల్స్ లో ఉదయం 10 కే కంప్లీట్ చేసుకోవాలన్నారు.